@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | హైదరాబాద్ | శనివారం 27, జూలై 2024 | పేజీలు: 04



## కమీషన్ల కోసమే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారు

- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 26:

కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం మిగతా 2లో..




# నిరుద్యోగులకు శుభవార్త

## మరో 30వేల పోస్టుల భర్తీ..

### నిరసనలు వద్దు.. మీ అన్నగా అండగా ఉంటా

- తెలంగాణ ఏర్పాటుకు నిరుద్యోగ సమస్యే అత్యంత కీలకం
- అగ్నిమాపక శాఖ పాసింగ్ అవుట్ పరేడ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 26:

తెలంగాణ ఏర్పాటుకు నిరుద్యోగ సమస్యే అత్యంత కీలకంగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని వట్టినాగులపల్లిలో నిర్వహించిన అగ్నిమాపక శాఖ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పదేళ్లు నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి కోసం ఎదురు చూశారన్నారు. కాంగ్రెస్ హయాంలో 90 రోజుల్లోనే 31 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు. మిగతా 2లో..






## డిసెంబర్‌లో పంచాయతీ ఎన్నికలు

- నవంబరులో నోటిఫికేషన్..
- బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై తర్జనభర్జన
- ఓటర్ల జాబితా ప్రకారం బీసీ గణనకు నిర్ణయం..
- గ్రామాలు, వార్డులు, మండలాల వారీ సర్వే..

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 26:

స్థానిక సంస్థల ఎన్నికలు డిసెంబరులో జరగనున్నాయా!? ఇందుకు నవంబరులో నోటిఫికేషన్ విడుదల కానుందా!? ఈ ప్రశ్నలన్నిటికీ 'ఔను' అనే అంటున్నాయి అత్యంత విశ్వసనీయ వర్గాలు. డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఈ మేరకు నవంబరులోనే మిగతా 2లో..

## 'ధరణి'పై లోతుగా అధ్యయనం

- భవిష్యత్‌లో సమస్యలు తలెత్తకుండా నిర్ణయం
- ప్రజాభిప్రాయంతో పాటు.. అఖిలపక్షంలో చర్చ
- అసెంబ్లీలోనూ చర్చించిన తరవాత మార్పులు:సిఎం రేవంత్

2



## వ్యవసాయరంగానికి పెద్దపీట వేసాం

- బడ్జెట్‌లో 72వేల కోట్లు కేటాయించాం..
- హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లా చేస్తామన్నావ్
- మూసీలో ఈతకొట్టేలా చేస్తానని ప్రగల్భాలు పలికావు
- గప్పాలు కొట్టే చరిత్ర నీదే అంటూ జూపల్లి విమర్శలు

2



## సత్వరమే పెద్దవాగు మరమ్మతులు

- ఈ సీజన్లోనే నీళ్లు ఇచ్చేలా ప్రణాళికలు
- అధికారులను ఆదేశించిన తుమ్మల

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 26:

పెద్దవాగు ప్రాజెక్టు ఆయకట్ట మరమ్మత్తు పనులు సత్వరమే చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశించారు. ఈ వానాకాలం లోనే రైతులకు సరిపడ సాగునీరు అందే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని మరమ్మత్తులు కోసం ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని సూచించారు. ప్రాజెక్టు తాత్కాలిక మరమ్మత్తులు, మిగతా 2లో..



## స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సమంజసం కాదు

- తెలంగాణ జన సమితి(తెజస) అధ్యక్షుడు ఆచార్య కోదండరాం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 26:

ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై తెలంగాణ జన సమితి(తెజస) అధ్యక్షుడు ఆచార్య కోదండరాం మండిపడ్డారు. దివ్యాంగులపై ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైకల్యం పేరుతో వారి హక్కులను హరించడం సరైంది కాదన్నారు. 'దివ్యాంగులు కొన్ని మిగతా 2లో..

## ప్రజలే బీఆర్ఎస్‌ను చీల్చిచెండాడారు

- కేసీఆర్‌ను చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు: మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 26:

భవిష్యత్తులో బడ్జెట్‌ను చీల్చి చెండా డుతామంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపా జిట్ కోల్పో యారని వ్యాఖ్య లు చేశారు. "నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకో వాలి. 8నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదు" అంటూ మిగతా 2లో..





## ఆగస్టు 2వరకు గడువు

- కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి కాళేశ్వరం నీటిని ఎత్తిపోయాలి
- లేదంటే 50వేల మంది రైతులతో కదిలి మోటార్లు రన్ చేస్తాం
- ప్రభుత్వానికి కేటీఆర్ హెచ్చరిక
- పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో కన్నెపల్లి, మేడిగడ్డ సందర్శన

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 26:

వచ్చే నెల 2వ తేదీలోపు కాళేశ్వరం పరిధి లోని జలాశయాల్లో నీటిని నింపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీడు భూములను నీళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే మిగతా 2లో..



## సైనికుల త్యాగాలను దేశం మరవదు

- ఉగ్రవాదులను సమూలంగా పెకిలిస్తాం
- కార్గిల్ అమరులకు ప్రధాని మోడీ నివాళి
- పాక్‌కు పరోక్షంగా హెచ్చరికలు
- షింకున్‌లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు శ్రీకారం

వివరాలు 02లో..

నేటి ఫోకస్ న్యూస్

శనివారం 27, జూలై 2024

## కమీషన్ల కోసమే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారు

(మొదటి పేజీ తరువాయి..)

రూ.38,500 కోట్ల నుంచి రూ.80వేల కోట్లకు పెంచారు. కాగ్ లెక్కల ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.1.47లక్షల కోట్లు కావాలి. కాళేశ్వరం ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువ. ప్రాజెక్టులోని అన్ని పంపులను పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు అవుతుంది. ప్రాజెక్టు పూర్తయి అన్ని మోటార్లు రన్ చేస్తే ఈ వ్యయం ఇంకా పెరిగే అవకాశముంది. ఈ ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో రుణాలు తీసుకున్నారు. ఏడాదికి కాళేశ్వరంపై రూ.15వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. దాదాపు రూ.94 వేల కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద కేవలం 93 వేల ఎకరాలు మాత్రమే కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చింది. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని భారాస ఆరోపిస్తోంది. మేడిగడ్డ మొదలుపెట్టిన ప్పుడు, కూలినప్పుడు కూడా భారాస ప్రభుత్వమే అధికారంలో ఉంది. మేడిగడ్డలో పిల్లర్లు 6 అడుగులు లోపలికి కుంగాయి. నాసిరకంగా నిర్మించడం వల్లే బ్యారేజీ కుగిందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. ఎన్డీఎస్ఏ నివేదికపైనా భారాస ఆరోపణలు చేస్తోంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. అక్టోబరు 21న బ్యారేజీ కుగింది.. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబరులో. మేడిగడ్డ వద్ద ఎవరో బాంబులు పెట్టినట్టు ఎఫ్ఐఆర్ కూడా ఫైల్ చేశారు. బ్యారేజీ కుంగినా కేసీఆర్ నోరు మెదపలేదు. ఎన్డీఎస్ఏ సలహా, సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లు తెరుస్తాం. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండ్రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం. ఎల్లంపల్లి నుంచి పంపింగ్ మొదలుపెట్టి మిడ్ మానేరుకు నీటిని తరలిస్తాం" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సమంజసం కాదు

(మొదటి పేజీ తరువాయి..)

ఉద్యోగాలకు పనికిరారని స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. వాళ్లు సకాలంగుల కంటే ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. చట్టాలను అమలు చేయాల్సిన ఏఐఎస్ అధికారిణి వైకల్యాన్ని కించపర్చడం సమంజసం కాదు. స్మితా సబ ర్వాల్.. తను చేసిన వ్యాఖ్యలను వెనక్కితీసుకోకపోగా.. సమర్థించు కోవడం శోచనీయం. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయ కుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి"అని కోదండరాం అన్నారు.

## సైనికుల త్యాగాలను దేశం మరవదు

లద్దాఖ్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 26:

దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కార్గిల్ 25వ విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై విరుచుకు పడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉం ది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారు చే స్తున్న వారికి నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి.. శత్రువు లకు తగిన జవాబిస్తాయి అని మోదీ పాక్‌ను హెచ్చరించారు. కార్గిల్ యుద్ధానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది.

## 'ధరణి'పై లోతుగా అధ్యయనం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 26:

ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయడం ద్వారా శాశ్వత పరిష్కారం దక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, సవరణలపై కొత్త సమస్యలు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని, అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని, అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ధరణిపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ధరణి సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు ఇతర అంశాలపై చర్చించిన సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ విషయంలో రైతులు నానా ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివేమి ఉండకూడదని భావించిన రేవంత్.. శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని సూచించారు. అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ధరణిపై కీలకంగా చర్చించిన ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి,

# నిరుద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలో భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులకు ఇవాళ శిక్షణ పూర్తి అయిన విషయం తెలిసిందే. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసుకుంటున్న శిక్షణ నేటితో పూర్తయింది. ఈ క్రమంలోనే ఇవాళ ఫైర్ మెన్ అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెల నిండా సంతోషిస్తున్నారన్నారు. ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశామన్నారు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నానని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. అందులో భాగంగానే విద్య, వ్యవసాయానికి బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖు జీతం అందించి ఉద్యోగులకు ప్రభుత్వంపై విశ్వాసం కల్పించామని రేవంత్ తెలిపారు. 90 రోజుల్లో మరో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకు పైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఒక సూచన చేశారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించాలని రేవంత్ తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

### తెలంగాణ యువతకు అండగా ప్రభుత్వం: సిఎం రేవంత్

ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని సిఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశామన్నారు. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలో భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులు శిక్షణ పూర్తి చేసుకున్నారు. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసుకుంటున్న శిక్షణ పూర్తయింది. ఈ క్రమంలోనే అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెలనిండా సంతోషిస్తున్నారని అన్నారు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నానని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. అందులో భాగంగానే విద్య, వ్యవసాయానికి బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖు జీతం అందించి ఉద్యోగులకు ప్రభుత్వం పై విశ్వాసం కల్పించామని రేవంత్ తెలిపారు. 90 రోజుల్లో మరో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకు పైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామ న్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఒక సూచన చేశారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించా లని రేవంత్ తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించేం దుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో తెలంగాణ ఫైర్ సర్వీసెస్ అండ్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

### డిసెంబర్‌లో పంచాయతీ ఎన్నికలు

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుందని ఆ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీ కాలం జనవరిలో ఎంపీ టీసీ, జడ్పీటీసీ పదవీ కాలం జూలై మొద టి వారంతో ముగిసింది. పదవీ కాలాలు ముగిసేలోపే ఎన్నికలను నిర్వహించి కొత్తవారిని ఎన్నుకో వాలి. సర్పంచిల పదవీ కాలం ముగిసి ఇప్పటికే ఆరు నెలలు దాటేసింది. ఫలితంగా, స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు ఇప్పటికే నిలిచిపోయాయి. ఈ నిధులు సాధించుకోవాలంటే సాధ్యమైనంత తొందరగా స్థానిక ఎన్నికలను నిర్వహించాలనే ఆలోచనలో సర్కారు ఉంది. అలాగే, రుణ మాఫీ ప్రక్రియ పూర్తయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ఈ ప్రక్రియ ఆగస్టు 15వ తేదీనాటికి పూర్తి కానుండడంతో ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించాలని పావులు కదుపుతున్నారు. ముందుగా సర్పంచ్, తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. మునిపాలిటీలకు మాత్రం వచ్చే ఏడాది జనవరి తరువాత ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్టు తెలిసింది. రిజర్వేషన్లు 50 శాతాన్ని మించరాదన్న సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఈసారి కూడా బీసీలకు 23 శాతమే అమలవుతుందా!? లేక బీసీలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నట్లు చట్ట సవరణ చేసి వాటిని పెంచే అవకాశం ఉంటుందా!? అనే అంశంపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. నిజానికి, గత బీఆర్ఎస్ సర్కారు 2018లో పంచాయతీరాజ్ చట్టంలో పలు సవరణలు చేసింది. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించింది. ఆ ప్రకారమే 2019లో స్థానిక ఎన్నికలను నిర్వహించింది. జనాభా దామాషా ప్రకారం తమకు రిజర్వేషన్లు పెంచి అమలు చేయాలని బీసీలు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. కానీ, రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీం కోర్టు ఆదేశాలు ఇందుకు ప్రతిబంధకంగా మారాయి. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లను కల్పిస్తున్నారు. సుప్రీం కోర్టు నిర్దేశించిన 50 శాతం కోటా మించకుండా ఆయా రాష్ట్రాలు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే, బీసీల ఆకాంక్షలను నెరవేర్చడానికి వారి జనాభాను తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుల గణనకు ఆదేశించిన విషయం తెలిసిందే. కానీ, అది ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం లేదు. దాంతో, ఓటర్ల జాబితా ప్రకారమే ఈ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు తెలిసింది. దాని ప్రకారమే బీసీల జనాభా ఎంతనే విషయాన్ని తేల్చనుందని సమాచారం. ఈ మేరకు ఎన్నికల సంఘం నుంచి తాజా ఓటర్ల జాబితాను పంచాయతీరాజ్ శాఖ తీసుకుంటుంది. గ్రామాలు, వార్డులు, మండలాలవారీగా వివరాలు సేకరించి బీసీ కమిషన్‌కు అందజేస్తుంది. క్షేత్రస్థాయిలో బీసీలు ఎంత మంది ఉన్నారనే వివరాలను పరిశీలించి.. బీసీలు రాష్ట్రంలో ఎంతమేర వెనకబాటుకు గురయ్యారు? వారికి ఎంతమేర రిజర్వేషన్లు కల్పించాలనే అంశంపై ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. కాగా గ్రామ, వార్డు, మండలవారీగా స్థానిక వివరాల సేకరణకు సుమారు 35-45 రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. అనంతరం బీసీ కమిషన్ వాటిని పరిశీలించి ప్రభుత్వానికి నివేదించేందుకు సుమారు 55-65 రోజుల సమయం పడుతుంది.

# ప్రజలే బీఆర్ఎస్‌ను చీల్చిచెండాడారు

(మొదటి పేజీ తరువాయి..)

కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. "నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్" అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని నిలదీశారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అటువైపు అడుగులు పడుతున్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంలో పది రోజుల్లో ట్రయల్ రన్ ఉంటుందని, డిసెంబర్‌లోపు కాల్వల నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుంచి మిషన్ బేరింగ్ వచ్చే నెల 10న వస్తుందన్నారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. కాగా.. తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేసీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే.. సభలో బడ్జెట్ ప్రసంగం ముగింపు రెండు నిమిషాల ముందే బయటకు వచ్చిన కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేతగా తొలిసారి మాట్లాడారు. దాదాపు పదేళ్ల తర్వాత కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులను, వృత్తి కార్మికులను వంచించిందని విమర్శించారు. బడ్జెట్ అంతా ట్రాష్. గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని దుయ్యబట్టారు. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో పారిశ్రామిక పాలసీ లేదని.. ఐటీ పాలసీ లేదని అన్నారు. పేదలకు సంబంధించి ఈ సర్కారుకు ఓ పాలసీ అంటూ లేదన్నారు. ఇది పేదల, రైతు బడ్జెట్ కాదన్నారు. ఎవరి బడ్జెట్ అనేది విశ్లేషణలో తెలుస్తుందని.. భవిష్యత్తులో దీన్ని చీల్చి చెండాడతామంటూ మాజీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బడ్జెట్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా గట్టి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర బడ్జెట్‌పై స్పందించని కేసీఆర్.. రాష్ట్ర బడ్జెట్ మీద మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి సీతక్క విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌పై మాట్లాడని కేసీఆర్.. రాష్ట్ర బడ్జెట్‌ను విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని మంత్రి అన్నారు. "ఎన్నడూ లేని విధంగా ఈ రోజు కేసీఆర్ మీడియా పాయింట్‌కి వచ్చారు. తొందర్లోనే కోర్టు బోన్‌లోకి వస్తారు. కేసీఆర్ ఊహల్లో బతికారు. ఇంకా నేనే రాజు అనుకుంటున్నారు. మీరు పెట్టిన బడ్జెట్ ఎవరికి ఉపయోగపడలేదు" అంటూ ఎమ్మెల్యే వంశీ కృష్ణ వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి బడ్జెట్ దగ్గర ఉందని... అందుకే ప్రతిపక్షానికి మింగుడు పడటం లేదని మరో ఎమ్మెల్యే సంజీవ రెడ్డి అన్నారు.

## ఆగస్టు 2వరకు గడువు

(మొదటి పేజీ తరువాయి..)

తలంపుతో పంపులను ఆన్ చేయడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావే శాల్లోపు కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ఆన్ చేయాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కన్నెపల్లి లక్ష్మి పంప్ హౌస్‌ను కేటీఆర్ పరిశీలించారు. అనం తరం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువ న్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులం ప్రాజెక్టును పరిశీ లించామని చెప్పారు. 'దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారు. తెలంగాణలో కరువు అనే మాట వినపడొద్దని ఈ ప్రాజెక్టును నిర్మించారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ నీటి సమస్య లేదు. గతంలో నీటి సమస్య ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నది. ఈ ప్రభుత్వం పంటల సాగు కోసం నీరు ఇచ్చే పరిస్థితి లేదు. శ్రీరాంసాగర్‌లో నీళ్లు లేవు, ఎల్ఎండీలో 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. మిడ్ మానేరులోనూ 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. శ్రీరాంసాగర్ సామర్థం 90 టీఎంసీలు అయితే ఇప్పుడు 25 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. హైదరాబాద్‌కు కూడా మంచినీళ్లు అందించొచ్చు. 15 టీఎంసీలతో కొండ పోచమ్మ సాగర్ కట్టుకున్నం. 50 టీఎంసీలతో మల్లన్న సాగర్ కట్టుకున్నం. లక్ష్మి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారు. పది లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా కిందకు పోతున్నాయి. కాళేశ్వరం దగ్గర గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. రిజర్వాయర్లు మాత్రం గొంతెండి ఎడారిలాగా మారాయని అన్నారు. ఇంత గొప్ప సిస్టమ్ రూపొందించడం మరొకరి వల్ల కాదు. 17 పంపులు రెడీగా ఉన్నాయి. రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు. రాజకీయ పరమైన నిర్ణయం వల్లే నీటిని ఎత్తిపోయడంలేదు. ప్రభుత్వం తలచుకుంటే 18 లక్షల ఎకరాలకు నీళ్లివ్వొచ్చు. నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బస్వాపూర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్ రైతులు నీటికోసం ఎదురుచూస్తున్నారు. తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట వరకు రైతులు కాళేశ్వర జలాల కోసం ఎదురుచూస్తున్నరు. ఆరు నెలలు రాజకీయం చేద్దాం.. నాలుగున్నరేండ్లు ప్రజల కోసం కష్టపడి పనిచేద్దామని అన్నారు. నీటిని లిఫ్ట్ చేస్తే రెండు రోజుల్లో మిడ్ మానేరుకు చేరుకుంటాయి.

## సత్వరమే పెద్దవాగు మరమ్మతులు

(మొదటి పేజీ తరువాయి..)

బండ్ ఫార్మేషన్ అప్రోచ్ కెనాల్ పనులు కోసం అడిగినే వెంటనే స్పందించి సీఎం రేవంత రెడ్డి , నీరు పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేసిన్నట్లుగా ఆయన తెలిపారు. రూ. 3 కోట్ల 50 లక్షలతో ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సీజన్ లోనే ప్రాజెక్ట్ తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ఆయకట్టు కింద రైతుల పంటలకు సాగునీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు కోసం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటాం

అమరావతి, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 26:

గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. తూర్పు, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాలు వరద ప్రభావానికి గురయ్యాయని తెలిపారు. 4317 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. 1.06 లక్షల ఎకరాల్లో వరి నాట్లు ముంపునకు గురయ్యాయి. మొక్క జొన్న, పత్తి లాంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి. అల్లూరి జిల్లాలోనూ కొన్ని చోట్ల వరద ప్రభావం ఉంది. ఇళ్లు నీట మునిగిన బాధితుల కోసం ప్రభుత్వం సహాయక శిబిరాలు ఏర్పాటు చేసింది. శిబిరాల్లో ఉన్న వారికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున అందిస్తాం.

## వ్యవసాయరంగానికి పెద్దపీట వేసాం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 26:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా ట్రాష్.. గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని.. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... 2023లో రెండు లక్షల తొంభై వేల కోట్లు ఖర్చు చేసినట్టు కేసీఆర్ ప్రజలకు చూపించారని.. ఆదాయాన్ని ఎక్కువగా చూపించి ప్రజలను మోసం చేసినప్పుడు.. అది గ్యాస్, ట్రాష్ కాదా? అని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ బడ్జెట్‌లో 25 శాతం వ్యవసాయానికి ఖర్చుపెడితే.. 15 శాతం గత ప్రభుత్వం అప్పులు తీర్చడంలోనే సరిపోతుందని తెలిపారు.కేసీఆర్ అమల్లోకి తెచ్చిన రైతు బంధుని రైతు భరోసాగా మార్చి కొనసాగించామన్నారు. రైతు పండించిన ధాన్యానికి అదనంగా 500 రూపాయిలు బోనస్ ఇచ్చామన్నారు. ఏడు నెలలకే తాము 30,000 కోట్ల అప్పు తెచ్చామని కేసీఆర్ మాట్లాడుతున్నారని.. తాము తెచ్చిన అప్పు బీఆర్ఎస్ చేసిన అప్పులు తీర్చడానికే సరిపోతుం దంటూ వ్యాఖ్యలు చేశారు. 'అసెంబ్లీకి కేసీఆర్ ఇన్నిరోజులు ఎందుకు రాలేదు? అంత గర్వమా? కేసీఆర్ కన్నా రేవంత్ రెడ్డిది చిన్న వయసు కాబట్టి ఆయన ముందు అసెంబ్లీలో కూర్చోవడానికి కేసీఆర్‌కు చిన్న చూపా?' ప్రశ్నల వర్షం కురిపించారు. ఆరు గ్యారంటీలు కూడా ఒక్కొక్కొటిగా అమలు చేస్తున్నప్పటికీ కేసీఆర్ తమపై విమర్శలు చేస్తూన్నారని మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కేసీఆర్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో వర్షాలు వస్తే కేసీఆర్ హయాంలో ఫామ్ హౌస్‌లో కూర్చొని మొసలి కన్నీరు పెట్టారని జగ్గారెడ్డి విమర్శించారు. పిట్ట కథలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి దగ్గరలో నిన్నటి బ్జడెట్ ఉందన్నారు. కేసీఆర్ హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తా, మూసి నదిలో ఈతకొట్టేలా చేస్తా అని గప్పాలు కొట్టిండు అని అన్నారు. ఓల్డ్ సిటీ లో మౌలిక వసతులు లేవని తెలిపారు. మెట్రో విస్తరణకు నిధులు ఇచ్చారన్నారు. రూరల్ ప్రాంతంతో పాటు రాజధాని హైదరాబాద్ కోసం భారీగా నిధులు కేటాయించారని చెప్పారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బ్జడెట్ చదువుతుంటే కేసీఆర్ బయటికొచ్చి విమర్శలు చేశారని జగ్గారెడ్డి మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా కేసీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. 'నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదు' అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. 'నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్' అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బ్జడెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని మంత్రి కోమటిరెడ్డి నిలదీశారు.

## గ్రామాల్లో దోమల నివారణ, పరిశుభ్రతపై
# విస్తృత అవగాహన కల్పించాలి






- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

గ్రామాల్లో పరిశుభ్రత దోమల నివారణ పై విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా రెవల్లి, గోపాల పేట మండలాల్లో పర్యటించి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. రేవల్లి మండలంలోని పాత తండా, తల్పనూర్, నాగపూర్, బండ్రాయిపాకుల గ్రామాలను సందర్శించి డ్రైడే నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మురుగు కాలువల పూడిక ఎప్పటికప్పుడు తీస్తూ మురుగు నీరు సజావుగా పారే విధంగా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని దోమల నివారణ కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో బయట పడిఉన్న కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, మూతలు పడేయడం వల్ల వాటిలో నిలిచే కొద్దిపాటి వర్షం నీళ్ల లో డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టి వాటి సంతానం వ్యాప్తి చెందిస్తాయన్నారు. అందువల్ల వాటిని లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాలువలు శుభ్రం చేసి సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేయాలని అదేవిధంగా మంచి నీటి ట్యాంక్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి రిజిస్టరులో నమోదు చేయాలన్నారు. గ్రామపంచాయతీ లో రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గోపాల్ పేట మండలంలోని జడ్పి హైస్కూల్లో మొక్కలు నాటారు. కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి సదుపాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేవల్లి మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఏపీఓ, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు అదనపు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.



# సిసి రోడ్డు వేయాలని నాట్లు వేసి నిరసన

**తొర్రూరు (నేటి ఫోకస్ న్యూస్)–జూలై 26:**

మున్సిపాలిటీ లోని 9వ వార్డు గోశాల ముందు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు శుక్రవారం బురద మయంగా ఉన్న రోడ్డుపై వరి నాటు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని అనేకసార్లు మున్సిపల్ కమిషనర్,స్థానిక కౌన్సిలర్ కు చెప్పినప్పటికీ పట్టించుకోకుండా సిసి రోడ్లు వేయకపోవడంతో చినుకు పడితే చిత్తడిగా మారుతుందని, దీంతో ఇతర పనులకు ఇంట్లో నుంచి బయటికి వెళ్లాలంటే జారీ పడిపోతున్నామని, టూవీలర్లు కనీసం నడవకుండా ఉండడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నామని, మా ప్రాంతంలో కాంట్రాక్టర్లు సిసి రోడ్లు నిర్మాణానికి ప్లాంట్ ఏర్పాటు చేయడంతో ఆ వాహనాల రాకపోకల వలన రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడి బురద మాయంగా మారిపోయిందని వాపోయారు. ఇండ్లు ఉన్న దగ్గర సిసి రోడ్డు వేయకుండా ఖాళీ ప్లాట్లు ఉన్న ప్రాంతంలో సిసి రోడ్లు వేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి సిసి రోడ్లు వేయాలని కోరారు. ఈ నిరసనలో స్థానికులు డాక్టర్ సోమశేఖర్,గూడెల్లి ప్రేమలత,మోటం శివ,మోటం లక్ష్మి, దండే అరుణ, ప్రవీణ రాణి,జీలకర పూలమ్మ, లింగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్మిత సబర్వాల్‌ను అరెస్టు చేయాలి

## – వికలాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్




**సూర్యాపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)–జూలై 26:**

దివ్యంగుల కోటపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వెంటనే వికలాంగుల సమాజానికి క్షమాపణ చెప్పాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ గరిడేపల్లో స్మితా సబర్వాల్ చిత్రపటానికి రక్తాభిషేకం చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేసి రోడ్డుపై బైఠాయించి వినూత్న రీతిలో నిరసన తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందం వికలాంగులను అవమానపరిచిన స్మితా సబర్వాల్ పై కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకొని ఆమె ఐఏఎస్ ను రద్దు చేసి వికలాంగుల హక్కుల చట్టం 2016 నిబంధనల మేరకు ఆమెను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్. సివిల్స్ ఉద్యోగాలలో దివ్యాంగులకు రిజర్వేషన్లు అవసరమా అంటూ దివ్యంగుల కోటపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వెంటనే వికలాంగుల సమాజానికి క్షమాపణ చెప్పాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ లతో కలిసి వికలాంగులను అవమానపరిచిన సీనియర్ ఐఏఎస్ అధికారి తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ స్మితా సబర్వాల్ చిత్రపటానికి కోడి రక్తంతో రక్తాభిషేకం చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేసి రోడ్డుపై బైఠాయించి వినూత్న రీతిలో నిరసన తెలిపిన అనంతరం నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ సివిల్స్ ఉద్యోగాలలో వికలాంగులకు రిజర్వేషన్ అవసరం లేదంటూ వికలాంగుల సమాజాన్ని అవహేళన చేసి మాట్లాడిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ తన ఉద్యోగానికి రాజీనామా చేయాలని 24 గంటల్లోగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్ర లోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ఆమెపై చర్యలు తీసుకోవాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అత్యున్నత పదవిలో ఉండి దివ్యాంగ సమాజం ఆత్మగౌరవం దెబ్బతీసేలా ట్వీట్ చేసిన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను సమర్థిస్తూ అది ఆమె వ్యక్తిగత అభిప్రాయమని దానికి ప్రభుత్వానికి సంబంధం లేదని విచక్షణారహితంగా మాట్లాడటం దురదృష్టకరమని జ్యూడిషల్ వ్యవస్థను పార్లమెంటరీ వ్యవస్థను తప్పుబట్టేలా మాట్లాడిన ఆమెపై చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు రాకపోవడంతోనే ఆమె వ్యాఖ్యల వెనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర కూడా ఉన్నట్లు తాము భావిస్తున్నామని తెలిపిన ఆయన సంఘం నేతలతో కలిసి గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో స్మిత సబర్వాల్ పై కేసు నమోదు చేయాలని ఎస్ఐ ని కలిసి ఫిర్యాదు చేశారు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికీ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్ మద్దతు ప్రకటించారు సంఘం జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

- ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నాగినేని సరిత

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 26:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో లాల్ బజార్ లోని, చిన్న కమీల ఫ్రెండ్స్ అసోసియేషన్, టైగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నాగినేని సరిత హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకుల ఆహ్వాన మేరకు హాజరైన సరిత, సరిత కుమారుడు నీరజ్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ... బోనాల పండుగ సందర్భంగా ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని, సంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతోగానో ఆకట్టుకున్నాయని అన్నారు.



ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహేష్, అన్ను, చంటి, కిషోర్, చిన్న, రాజు, శ్రావణ్, టైగర్ అసోసియేషన్ సభ్యులు పృథ్వి, సంతోష్, అనుభవ్, సందీప్, ఉదయ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని
# అసెంబ్లీ ముందు సంజీవ్ ఆందోళన

- గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారులను విస్మరించిండు
- ఉద్యమకారులను అమరవీరుల కుటుంబాలను రేవంత్ రెడ్డి ఆదుకోవాలి
- తెలంగాణ ఉద్యమకారుల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, పోలీస్ ఉద్యమకారుడు సంజీవ్ విజ్ఞప్తి



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 26:**

తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, పోలీస్ ఉద్యమకారుడు, కంటోన్మెంట్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి, భోర్గి సంజీవ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆవేదనను వినిపించడానికి అసెంబ్లీ ముందు ఆయన ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ...



1969. 2014 సంవత్సరాల తెలంగాణ ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను, గత ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని అసెంబ్లీ ముందు ఆందోళన చేస్తున్న సంజీవ్ ను బేగంబజార్ పోలీసులు అరెస్టు చేశారు. తనను అరెస్టు చేసిన తన ఉద్యమం ఆగదని, అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తను ఉద్యమిస్తానని ఆయన చెప్పారు.

## ఎన్ని శక్తులు అడ్డుకున్నా..
# విలీనం తథ్యం..

- కంటోన్మెంట్ విలీనాన్ని అడ్డుకుంటున్న శక్తులను తరిమికొట్టాలి
- సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గడ్డం ఏబుల్, సంకి రవీందర్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 26:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ విలీనాన్ని అడ్డుకుంటూ, ప్రజలను మభ్యపెడుతున్నాడని బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణపై, కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గడ్డం ఏబుల్, సంకి రవీందర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం నాడు వికాస్ మంచ్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉండే కంటోన్మెంట్ అభివృద్ధికి నామమాత్రపు నిధులు కేటాయించి, కంటోన్మెంట్ ప్రజలపై కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని నిరూపించుకున్నారని, కంటోన్మెంట్ జిహెచ్ఎంసి లో విలీనం అయితే బిజెపి నేతలకు కలెక్షన్లు రావని, అందుకే విలీనాన్ని అడ్డుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా కంటోన్మెంటు అభివృద్ధి కావాలంటే విలినానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ వికాస్ మంచ్ సభ్యులు అరుణ్ యాదవ్, అంబాల శ్రీనివాస్, మహమ్మద్ ఫసుద్దీన్, రామడుగు దామోదర్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## కార్గిల్ దివాస్‌ను సందర్భంగా
# భారీ ర్యాలీ..

- జెండా ఊపిరి ర్యాలీని ప్రారంభించిన జంపన్న ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 26:**

కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకొని, డివిజన్ లోని న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ ప్రాధమిక విద్యార్థుల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భముగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... విద్యార్థులకు చిన్ననాటినుండే దేశభక్తి, మన దేశ సైనికుల వీరోచిత పోరాటం దేశం కోసం అమరులైన వారి విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆశీర్వాదం, తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు షద్రక్, ఉపాధ్యాయులు హరినాద్, శోభారాణి, పద్మావతి, సరిత, లయన్స్ క్లబ్ సభ్యులు నారాయణ, స్థానిక ప్రజలు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి సాగు చేసినా.. రవాణా చేసిన అన్ని కట్

**ఫోకస్ న్యూస్ పాతినిధి. జులై 26.**



సంగారెడ్డి. జిల్లా సిర్గాపూర్ మండల ప్రజలకూ ముక్య గమనిక ఎవరైనా గంజాయి సాగు చేసిన, రవాణా చేసినా, ఎవరన్నా అమ్మిన కేసు నమోదు చేసి జైల్‌కు పంపించడం జరుగుతోంది మరియు ప్రభుత్వం నుండి వచ్చే అనీ పథకాలు కూడా కట్ చేయబడును రైతు బంధు, కరెంట్ %ఎశీఅఅవష్ఱశీఅ%, పంట బీమా అన్ని గవర్నమెంట్ పతకాలు నిలిపివేయబడును మరియు జైల్ కు వెళ్తారు మరియు వారి పై ప్రత్యేక నిఘా ఉంచబడును. ఎవరికన్నా %ఱఅటశీతీఎఝఱశీఅ% తెలిస్తే పోలీస్ వారికి తెలియజేయాలి వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడును.



## ఘనంగా ఆదనపు కలెక్టర్
# జన్మదిన వేడుకలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సహచర ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల తో పాటు వివిధ శాఖల ఉద్యోగులు ఆయనకు పూల మొక్కలు, బొకేలు, శాలువాలతో ఘన సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ పాల్గొన్నారు.

